సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి


లక్కొండ గ్రామంలో రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

గంగవరం: ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు చెంతకే అందజేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పిడతమామిడి, లక్కొండ, మర్రిపాలెం, మోహనాపురం గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ధనలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాలతో పాటు మరిన్ని పథకాలతో సీఎం జగనన్న విప్లవాత్మకమైన పాలనకు తెర తీశారన్నారు.దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లతో ప్రజలకు సేవలు మరింత చేరవయ్యాయన్నారు. గంగవరం మండలంలో సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం రూ.135 కోట్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసినట్టు చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే ధనలక్ష్మి పంపిణీ చేశారు. ఎంపీడీవో బి.శ్రీనివాసులు, తహసీల్దార్ ఎం.శ్రీమన్నారాయణ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ ఎంపీపీలు రామ తులసి, గంగాదేవి, కో–ఆప్షన్ సభ్యుడు ప్రభాకరరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు సిద్ధార్థ దొర, ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, పద్మావతి, సర్పంచులు మరిడమ్మ, రమణమ్మ, పార్వతి, లక్ష్మి, రామలక్ష్మి, అక్కమ్మ, కామరాజు, మడకం వెంకటేశ్వర్లు, లీలావతి, ఏవో విశ్వనాథ్, ఆర్ఐ జిలానీ బాష, ఈవోపీఆర్డీ నర్సింగరావు, నాయకులు రఘునాథ్, అప్పలరాజు, ఏడుకొండలు, శ్రీను, సురేష్, అజయ్, గణేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షో పోస్టర్ ఆవిష్కరణ


ఎటపాకలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ఎటపాక: మండలంలో ఈనెల 10న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో చేపట్టనున్న వైఎస్సార్‌సీపీ రోడ్ షో పోస్టర్‌ను కన్నాయిగూడెంలో గురువారం నియోజకవర్గ పార్టీ బూత్ కన్వీనర్, అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, కన్వీనర్ వాసు, నాయకులు వెంకటేశ్వర్లు, రేవతి, వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు బాలకృష్ణ, శివబాబు, నాగేశ్వరరావు, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు

వీఆర్ పురం: మండలంలో బుధవారం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ రోడ్ షో విజయవంతానికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలను కన్వీనర్ సత్తిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగులు, నేతలు సత్యనారాయణ, చిక్కాల బాలు, రాజు, బాలాజీ, నరేష్ తదితరులు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు


పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

వీఆర్ పురం: మండలంలోని కుందులూరు పంచాయతీకి చెందిన 9 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు బంధం రాజు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌బాబులు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టమటం ప్రసాద్, రవ్వా ప్రసాద్, కథల రామిరెడ్డి, పొడియం మోహన్‌బాబు ,పండా దినేష్ ,బీట్రూ కళ్యాణి, పండా చందూ, కదల సూర్యరెడ్డి, సాదాల పండమ్మ తదితరులున్నారు.

గ్రామాల్లో రోడ్ల పనుల పరిశీలన

అనంతగిరి: పినకోట పంచాయతీ పినకోట–గడ్డిబంద, బోనూరు–పి.గంగవరం గ్రామాల్లో చేపడుతున్న పనులను ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వేణుగోపాల్, డీఈఈ సుబ్బారావు తదితరులు గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఏఈ గణేష్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శివ తదితరులున్నారు.

మారేడుమిల్లి: మండలంలోని పూజరి పాకలు గ్రామంలో చేపడుతున్న రోడ్డు పనులను సర్పంచ్ కొండ జాకబ్, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు తదితరులు గురువారం పరిశీలించారు. ఉప సర్పంచ్ బోడ్డేటీ వీరబాబు, వార్డు సభ్యులు భూలక్ష్మి, రాములమ్మ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో సెక్టార్ అధికారులతో తహసీల్దార్ రఫీ గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశామని, 100 మంది సెక్టార్ అధికారులను నియమించినట్టు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కుర్చీలు, బెంచీలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. డీటీ అప్పలస్వామీ, గిరిజన సంక్షేమశాఖ ఏఈ జబ్బార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, ఇంజనీర్ మురళీకృష్ణ, ఏపీఎం దేవమంగ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

వై.రామవరం: చామగడ్డ, యార్లగడ్డ గ్రామాల్లో గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలను ప్రారంభించారు. దేవరమదుగులు, రాచపాలెంల, చింతకర్ర పాలెంలలో తాగునీటి పథకాల పనులకు ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి గురువారం శంకుస్థాపనలు చేశారు. వారు మాట్లాడుతూ ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నాయన్నారు. వైస్ ఎంపీపీలు జోగిరెడ్డి, విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, కన్వీనర్ అప్పారావు, సర్పంచ్‌లు నర్సింహమూర్తి, నరసింహరావు, కృష్ణారెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

జి.మాడుగుల: నుర్మతి పంచాయతీ వంట్రాంగుల–గొప్పువీధి (ఎగవాకపల్లి) మట్టి రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ సూరిబాబు, వైస్ వరలక్ష్మి గురువారం ప్రారంభించారు.

గిట్టుబాటు ధరలపై అవగాహన

డుంబ్రిగుడ(అరకులోయ టౌన్): మార్కెట్ కమిటీల పనితీరుపై సంతబయలులో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్ గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కల్పిస్తున్న గిట్టుబాటు ధరలపై అవగాహన కల్పించాలని సూచించారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జీలు హస్తినకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిబిసొర్రు, గురు, ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ డిపోలో తనిఖీ

గూడెంకొత్తవీధి: స్థానిక జీసీసీ డీఆర్‌డిపోను డీటీ కుమారస్వామి గురువారం తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరకులను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

వీఆర్ పురం: చింతరేగుపల్లి వద్ద బుధవారం జరిగిన ప్రమాదంలో లక్ష్మయ్య(60) మృతి చెందిన విషయం విధితమే. లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఇన్‌చార్జ్ ఎస్ఐ బి.వెంకటేష్ గురువారం తెలిపారు.

హక్కుల సాధనకు కృషి

రంపచోడవరం/చింతూరు: రంపచోడవరం వేజ్ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో సంధ్యారాణి మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మహిళలను సన్మానించారు. మహిళలకు శానిటరీ నాప్‌కిన్‌లను పంపిణీ చేశారు. న్యాయవాది సత్యనారాయణ, సంస్థ సభ్యులు శేషారత్నం, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శశికళాదేవిని సత్కరించారు. ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ మృతికి సంతాపం


మౌనిక (ఫైల్)

మారేడుమిల్లి: సంత మార్కెట్ వీధికి చెందిన కూరసం మౌనిక (20) మారేడుమిల్లి సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తుంది. అనారోగ్యంతో ఆమె కాకినాడ జనరల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందినట్టు బంధువులు తెలిపారు. ఆమె మృతికి సహచర సిబ్బంది, స్థానికులు సంతాపం తెలిపారు.

ఉత్తమ ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా వలసమ్మ


కలెక్టర్ విజయసునీత నుంచి అవార్డు స్వీకరిస్తున్న వలసమ్మ

గూడెంకొత్తవీధి: ఐసీడీఎస్‌లో ఉత్తమ సేవలందించిన జీకే వీధి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.వలసమ్మను పాడేరులో కలెక్టర్ పి.విజయసునీత సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా పాడేరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ అవార్డులు ఇచ్చి సత్కరించారు. పెదవలస అంగన్‌వాడీ కార్యకర్త చిన్నమ్మికి అవార్డు లభించింది.

గుండెపోటుతో టీచర్ మృతి


కుమారి(ఫైల్)

కొయ్యూరు: అడాకుల పంచాయతీ కన్నంపేట జీపీఎస్ (టీడబ్ల్యూ) పాఠశాల ఉపాధ్యాయులరాలు జంపా గొంతమ్మకుమారి(35) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె గురువారం ఉదయం కాట్రగెడ్డ నుంచి పాఠశాలకు బయలుదేరారు. నడింపాలెం వచ్చేటప్పటికీ ఛాతిలో నొప్పి రావడంతో అక్కడే స్కూటిని ఉంచి తన అక్క ఇంటికి వెళ్లారు. వెంటనే కుమారిని నర్సీపట్నంలో ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించాలని వైద్యులు సూచించచంతో విశాఖ తరలిస్తున్నారు. అనకాపల్లి చేరేటప్పటికి ఆమె అపస్మారక స్థితికి చేరారు.అక్కడ ప్రభుత్వ వైద్యులకు చూపించగా ఆమె మరణించినట్టు నిర్ధారించినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఉపాధ్యాయురాలు గొంతమ్మ కుమారి మృతికి ఏటీడబ్ల్యూవో క్రాంతి కుమార్, ఎంఈవో రాంబాబ సంతాపం తెలిపారు.

గ్రామాల్లో చేతిబోర్లు

కొయ్యూరు: మంప, బూదరాళ్ల గ్రామాల్లో బ్రేక్ ట్రూత్ వాటర్ సంస్థ చేతిబోర్లను గురువారం ఏర్పాటుచేసింది. స్థానిక సామాజిక కార్యకర్త సమిరెడ్డి కృపానందం గ్రామాల్లో తాగునీటి బోర్ల కోసం ఆ సంస్థకు తెలియజేశారు. మంప గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు అబ్రహాం థామస్, శ్రీను మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా సంస్థ తరపున బోర్లు ఏర్పాటుచేశామన్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎస్.సూరిబాబు పాల్గొన్నారు.

సందడిగా ఫేర్‌వెల్


ఆకట్టుకున్న ముగ్గు

రాజవొమ్మంగి: స్థానిక జెడ్పీ పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలల్లో గురువారం ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్‌ఎం గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

మహాశివరాత్రికి సర్వం సిద్ధం

పెదబయలు/రాజవొమ్మంగి/ వీఆర్‌పురం/అడ్డతీగల/ కూనవరం: మహాశివరాత్రి వేడుకలకు శైవక్షేత్రాలన్నీ ముస్తాబయ్యాయి. శుక్రవారం రాత్రి భక్తుల జాగరణ కోసం ఆలయాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. పెదబయలు మండలంలోని కిముడుపల్లిలో 500 ఏళ్ల చరిత్రగల శ్రీశివకేశువులు స్వామి పురాతన ఆలయం వద్ద నిర్వహించనున్న వేడుకకు ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి భక్తులు తరలిరానున్నారు. రాజ వొమ్మంగి మండలం జడ్డంగిలో తిరునాళ్లు జరగనున్నాయి. వీఆర్ పురం వడ్డిగూడెంలో సతీపార్వతి రుద్రకోటేశ్వర స్వామి ఆలయం, అడ్డతీగలలో పనవగిరి క్షేత్రం, కూనవరంలోని శబరి దుర్గాంబ సంగమేశ్వర స్వామి ఆలయం, కుమారస్వామి గుట్టపై వల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.నదీ జలాల్లో పుణ్యస్నానాలాచరించేందుకు ఏర్పాట్లు చేశారు.

గిరిజన మహిళకు ఉత్తమ రైతు అవార్డు


అవార్డు అందుకుంటున్న విజయమ్మ

బుచ్చెయ్యపేట : కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనలతో కొత్త పంటల సాగుపై ఆసక్తి చూపుతున్న అల్లూరి జిల్లా పెదబయలు మండలం సిరసపల్లి గ్రామానికి చెందిన మరిచెట్టు విజయమ్మకు మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఉత్తమ మహిళా రైతు అవార్డు అందుకున్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, వైస్ చాన్సలర్ శారదా జయలక్ష్మి చేతుల మీదుగా ఆమె అవార్డు స్వీకరించారు. విజయమ్మను పలువురు అభినందించారు.